


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

జిల్లాల అనుబంధం




•సంపుటి : 4 •సంచిక : 189 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ మంగళవారం 06 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# ప్రవాసుల్ని తెలంగాణ కు రమ్మన్న సీఎం రేవంత్



**అక్షర విజేత హైదరాబాద్ :** గడిచిన కొద్ది రోజులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ నోటి నుంచి పదే పదే ఫ్యూచర్ సిటీ మాట రావటం తెలిసిందే. హైదరాబాద్.. సికింద్రాబాద్.. సైబరాబాద్ మాదిరే.. ఫ్యూచర్ సిటీని నెలకొల్పుతామంటూ ఇటీవల ముగిసిన అసెంబ్లీ సమావేశాల్లోనూ పలుమార్లు చెప్పిన సీఎం రేవంత్.. తాజాగా అమెరికాలో పర్యటిస్తున్న సందర్భంలోనూ ఇదే విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావించటం గమనార్హం. అంతేకాదు.. న్యూజెర్సీలోని తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రవాసులతో భేటీ అయిన సందర్భంలో తెలంగాణకు పెట్టుబడులతో రావాలంటూ ఆహ్వానించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయనేమన్నారంటే..

– రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు తీసుకురావడంలో భాగస్వాములు కావాలి. తెలంగాణ మీ జన్మభూమి. మీ దేశంలో మీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. అంతకు మించిన అత్యుత్తమ ప్రతిఫలం ఉంటుంది. మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకుంటే అంతకు మించిన సంతృప్తి బోనస్ గా లభిస్తుంది.

– హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలో నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నాం. ప్రపంచ స్థాయి మాస్టర్ ప్లాన్ తో హైదరాబాద్ ను అత్యున్నత స్థాయి నగరంగా తీర్చిదిద్దుతాం. హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు మీరందరూ కలిసి రావాలి.

– గత సంవత్సరం టీపీసీసీ అధ్యక్షుని హోదాలో అమెరికాకు వచ్చాను. పదేండ్ల పాటు సాగిన దుష్పరిపాలనకు, విధ్వంసాలకు విముక్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే మళ్లీ వస్తానని చెప్పాను. నేను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను.

– మీ నైపుణ్యాలు, మీ ప్రతిభా పాటవాలతో అమెరికాను పటిష్టంగా, సంపన్నంగా మార్చారు.ఇకపై తెలంగాణకు మీ సేవలు అందించాలి. తెలంగాణలో మెట్రో కోర్ అర్బన్ తో పాటు , సెమీ అర్బన్, రూరల్ క్లస్టర్లుగా విభజించి పెట్టుబడులకు ప్రత్యేకమైన వ్యవస్థలను రూపొందిస్తున్నాం.

– ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని మా ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది. ఇప్పటికే రైతులు, మహిళలు, యువకుల సంక్షేమం, అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం.

– రైతులకు ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీతో పాటు, ఇన్ పుట్ సబ్సిడీగా రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కు వంట గ్యాస్ సిలిండర్, నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్తు, ఉపాధ్యాయులకు పదోన్నతులు, విద్యార్థులకు నాణ్యమైన విద్య పథకాలను అమలు చేస్తున్నాం.

– ఇది ప్రారంభం మాత్రమే. భవిష్యత్తు ప్రణాళికలతో మా ప్రభుత్వం ముందుకు వెళుతుంది. మా పరిపాలనపై ఎలాంటి అపోహలు, ఆందోళనలకు తావు లేదు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమ్మిళిత ఆర్థిక వృద్ధిని వేగంగా సాధించేలా మా ప్రభుత్వం కొత్త పారిశ్రామిక విధానాన్ని తీసుకు వస్తుంది.

– ఇప్పుడేమో రాష్ట్రంలో అభివృద్ధి మందగిస్తుందంటూ లేని పోని అపోహలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే వాళ్లకు తగిన బుద్ధి చెప్పాం. అబద్ధాలకోరుల మాటలు తప్పని మరోసారి నిరూపిస్తాం. హైదరాబాద్‌ను భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా అభివృద్ధి చేసేందుకు పోటీ పడతాం.

## త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలి

**– మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 30వ వార్డు ఇందిరానగర్ లో యుజిడి సమస్యతో త్రాగునీరు కలుషితం అవుతుందని స్థానిక కౌన్సిలర్ బొండాల సువర్ణ, చైర్ పర్సన్ మంజుల రమేష్ దృష్టికి తీసుకురావడంతో సోమవారం చైర్ పర్సన్ ఇంద్రానగర్ లో పర్యటించి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలో యుజిడి లీకేజీలు, త్రాగునీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చైర్ పర్సన్ మున్సిపల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఇట్టి సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగులపల్లి రమేష్ కుమార్, మెప్మా వెంకటేష్, నాయకులు బొండాల శ్రీనివాస్, రంగరాజ్, వసంత్, మున్సిపల్ సిబ్బంది నాగేందర్, యాదయ్య, జవాన్ రాజు, రాఘవేందర్, ఆర్పి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసి ఔదార్యం చాటుకున్న పూర్వ విద్యార్థులు



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** మొగుళ్ళపల్లి మండలం, వేముల పల్లి గ్రామానికి చెందిన చిన్ననాటి స్నేహితురాలు క్లాస్మేట్ వతండుపుల సుమలత. తల్లి గారు రాధా అనారోగ్యం తో బాధపడుతు ఇటీవలే మృతి చెందారు పుట్టెడు దుఃఖం లో ఉన్న స్నేహితురాలు కుటుంబాన్ని వేములపల్లి గ్రామంలో చదువుకున్న 2003 2004 బ్యాచ్ చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం రోజున కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి అధైర్య పడకండి ముందు ముందు అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లక్ష్మి, సుజాత, సుప్రియ, మౌనిక, రమణ, రజిత ,పూర్ణచంద్ర రాజుకుమార్, మహేష్, రాజు ,బాలకృష్ణ ,శ్రావణ్ కుమార్,ఉన్నారు.

## మందమర్రి లో వీధి కుక్కల నుండి ప్రజలను కాపాడండి

**మందమర్రి మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించిన మా పద్మావతి వెల్ఫేర్ ఫౌండేషన్.**



**అక్షర విజేత మందమర్రి :** మందమర్రిలో వీధి కుక్కల బారి నుండి పిల్లలను, ప్రజలను కాపాడాలని కోరుతూ శనివారం రోజు మా పద్మావతి వెల్ఫేర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మందమర్రి మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మా పద్మావతి వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షులు అడ్వకేట్ రంజిత్ గౌడ్ మాట్లాడుతూ, రోజురోజుకు వీధి కుక్కల బెడద అధిక మవుతుందని, మందమరి బస్టాండ్ ఏరియాలో వరకు వీధి కుక్కలు తిరుగుతూ అందరినీ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. విద్యానగర్ ,రామన్ కాలనీ, పెట్రోల్ పంప్ ఏరియా ,ఫ్లైఓవర్, దీపక్ నగర్, మార్కెట్ ఏరియా మరియు మందమరి బస్టాండ్ పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు తీవ్ర ఆటంకం ఎదురవు తుందని, ముఖ్యంగా స్కూలుకు వెళ్లే పిల్లలకు, వృద్ధులకు చాలా ఇబ్బంది కలుగుతుందని, వెంటనే వీధి కుక్కల బెడదను తొలగించాలని పిల్లలను, ప్రజలను కుక్కల బారి నుండి కాపాడాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు.

## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**అక్షరవిజేత, మహాదేవపూర్:** మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ లొ సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు అంగన్వాడి టీచర్ పద్మ శ్రీకళ అంగన్వాడీ కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా

4లో

## విద్యార్థులకు 1,10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ నాయకులు ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్

**అక్షర విజేత నంగునూరు:** నంగునూరు మండల కేంద్రంలోని నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 22 మంది విద్యార్థులకు ఐఐఐటి లో ఉత్తీర్ణులైనా . విద్యార్థుల కృషికి తనవంతు ప్రోత్సాహం అందించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాధగోని చక్రధర్ గౌడ్ , ఒక్కో విద్యార్థికి 5,000 రూపాయలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో చక్రధర్ గౌడ్ మాట్లాడు తూ విద్యార్థులు ఇలాంటి విజయాలు



ఎన్నో సాధించి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవాలని, దేశం గర్వపడే విధంగా ముందుకు సాగాలని విద్యార్థుల కు సూచించారు ఈ కార్యక్రమంలో పలు వురు కాంగ్రెస్ నాయకులు ఉపాధ్యా యులు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం



**అక్షరవిజేత పెబ్బేర్ :** స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా తేది:05.08.2024 ఉదయం 9:30 గం. లకు జెడ్పీహెచ్ఎస్ వై శాఖాపూర్ మరియు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఊరంతా వీధి వీధి లో ప్లే కార్డు తో ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలకు స్వచ్ఛదనం - పచ్చదనం గురించి అవగాహన కల్పించారు. ఇంటి ముందుఇంటి పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాలలో, వీధులలో నీరు నిల్వ ఉండకుండా గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ గ్రామ పంచాయతీ సెక్రటరీ శేఖర్ రెడ్డి కె.బాలచంద్రా రెడ్డి మాజీ వైస్ ఎంపిపి ఏబిజే సత్యం సాగర్ మాజీ ఎంపిటిసి గ్రామస్థులు ఎం రామకృష్ణ యాదవ్, శ్రవణ్ కుమార్, సందీప్ రెడ్డి, గుర్రం సహదేవుడు, జక్కుల మన్నెం నాయుడు పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్ వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### బీరప్ప ,బోనాల,మహోత్సవంలో

# జమ్మ మౌనిక రాజు



**అక్షరవిజేత ఇబ్రహీంపట్నం :** రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధిబట్ల మున్సిపాలిటీ,లో ఘనంగా బీరప్ప బోనాలు పోచమ్మ మహంకాళి అమ్మ బోనాలు సమర్పించారు గ్రామస్తులు కోరిన కోరికలు తీర్చే ఊరదేవతకు మొక్కులు తీర్చేందుకు మహిళలు బోనం సమర్పించారు అధిబట్ల లో పోతురాజుల విన్యాసాలతో డప్పుల దరువు వేసుకుంటూ డోలు భజాలతో ఊరేగింపు నిర్వహిస్తూ బీరప్ప బోనాలు సమర్పించారు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో జమ్మ మౌనిక రాజు, జమ్మ శ్రీశైలం ,బల్లం యాదగిరి కోరే కళమ్మ జంగయ్య, కోరే శివయ్య బండ రాజు,కుల పెద్దలు పాల్గొన్నారు .

# బిచ్కుందలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం



**అక్షరవిజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమం గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించారు. అనంతరం గ్రామంలో ప్లే కార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి తాహసిల్దార్ సురేష్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ గ్రామ ప్రజలకు స్వచ్ఛదనం పచ్ఛదనం గురించి అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు ఇంటి ముందు, పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని,ఇంటి పరిసరాలతో పాటు వీధులలో నీరు నిల్వ ఉండకుండా గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గంగాధర్, మాజీ ఎంపీటీసీ అవార్ సురేష్, సాయిని బస్వరాజ్, చింతల్ హన్మండ్లు,బాలకృష్ణ, జాఫర్, కరీం,అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, గ్రామ ప్రజలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వేలేరూపాడు మండలంలో వరద బాధితులకు

## కీర్తన ఫిన్ సర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆర్థిక సహాయంతో వరద ముంపుకు గురైన వారికి ఆర్థిక సహాయం



**అక్షరవిజేత జీలుగుమిల్లి :** కీర్తన సంవత్సర లోన్ తీసుకున్న సభ్యులకు నిత్యవసర సరుకులు కీర్తన ఫౌండర్ శ్రీమతి పద్మజ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో పోలవరం నియోజవర్గం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు , జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్, మరియు సంజయ్ , సుధాకర్ , మోహన్ , గడ్డం వెంకటేశ్వర్లు రావు, బంధం వీరాస్వామి, నాగుల వెంకన్న, ఆవలం వంశీ, యువగలం బూడిపిటి సురేష్, శంకరం, కుంకునూరు మండలం అధ్యక్షులు యుగంధర్ గ, కొయ్యలగూడెం మండలం అధ్యక్షులు తోట రవి , జనసేన, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# అందరితో కలిసి మెలిసి ఉండే వ్యక్తిని

**-పి ఏ సి ఎస్ డైరెక్టర్ గా చేసిన అనుభవం ఉంది -స్వయంగా నేను రైతును, రైతు బాధలు తెలిసిన వ్యక్తిని**

**-జనరల్ రావడం వలన ధారూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఆశిస్తున్న -కాంగ్రెస్ పార్టీ నాయకుడు గడీల మల్లారెడ్డి**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ధారూర్ పిఎసిఎస్ డైరెక్టర్ గా చేసిన అనుభవం నాకు ఉందని, ధరూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ జనరల్ రావడం వలన నేను ఆ పదవిని ఆశిస్తున్నానని కాంగ్రెస్ పార్టీ నాయకుడు గడీల మల్లారెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు గడీల మల్లారెడ్డి అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధి తో మాట్లాడుతూ, స్వయంగా నేను రైతునని, రైతుల బాధలను తెలిసిన వ్యక్తిననీ అన్నారు. ప్రజలందరితో కలిసి మెలిసి ఉండే వ్యక్తినని,25 సంవత్సరాల నుండి రాజకీయాలలో కొనసాగుతున్నానని,10 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ, కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేయడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయడం జరిగిందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కాంగ్రెస్ పార్టీని వీడి మా పార్టీలోకి రావాలని ఎంత అడిగినా కాంగ్రెస్ పార్టీని వీడకుండా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దల సహకారం నాకు మెండుగా ఉందని, కాంగ్రెస్ పార్టీ ధరూర్ మండల సీనియర్ నాయకులు అందరూ నాకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడానికి సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ధారూర్ మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటానని అన్నారు. ధారూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జనరల్ రావడం వల్ల నేను ఆ పదవిని ఆశిస్తున్నానని అన్నారు. ధారూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కావాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలతో కలిసి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిశానని, ఆయన నా పట్ల సానుకూలంగా వుంటారని ఆశిస్తున్నానని అన్నారు. నాకు ధరూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇస్తే కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం ఛాయాశక్తుల కృషి చేస్తూ, ధారూర్ మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న అందరి రైతులకు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని అన్నారు.

# పేద దళిత మహిళ పట్ల కర్కశంగా వ్యవహరించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఏఐఎవైఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి**



**అక్షర విజేత,మానకొండూరు:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి కూతవేటు దూరంలో వున్న షాద్ నగర్ పట్టణంలో పేద దళిత మహిళ దొంగతనం అనే నెపంతో మహిళ పట్ల కర్కశంగా వ్యవహరించి అకారణంగా ఆమెను చిత్రహింసలు గురిచేసి మహిళ అని చూడకుండా ఆమెపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి విచక్షణ రహితంగా కొట్టిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి డిమాండ్ చేశారు. సైబరాబాద్ కమిషనర్ పరిధిలో ఉన్న షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో స్థానిక అంబేద్కర్ కాలనీకి చెందిన రవీందర్ అనే వ్యక్తి తన ఇంట్లో బంగారం, డబ్బులు పోయాయని గత నెల 24 న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుగా ఆ మరునాడు తన ఇంటి ముందు కొంత బంగారం, డబ్బులు ఉండగా చూడాడనికి వెళ్లిన ఆమెను నువ్వే దొంగతనం చేసావని రవీందర్ తోపాటు అతని కుటుంబ సభ్యులు దాడి చేశారు. దీంతో దొంగతనం అనే అభియోగంతో స్థానిక పోలీస్ స్టేషన్ వారు విచారణ పేరుతో రోజంతా మహిళను విచక్షణ రహితంగా కొట్టడమే కాకుండా అమానుషంగా దుస్తులు విప్పించి నెక్కర్ వేపిచ్చి బాధిత మహిళ పట్ల పోలీసులు కర్కశంగా వ్యవహరించారు. అంతేకాకుండా బాధితురాలు పై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించిన నేపథ్యంలో దెబ్బలు తట్టుకోలేక పోగా దాహం వేస్తే నీళ్లు తాగించి మరీ కోటింగ్ ఇస్తూ, బూటు కాళ్లతో తొక్కి బెల్ట్ లతో చితకబాదుతూ.. నేరం ఒప్పుకోవాలంటూ కన్నతల్లి ముందే కుమారుడికి చిత్రహింసలకు గురిచేశారు. బంగారం దొంగతనం జరిగిందని అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు నిర్దాక్షిణ్యంగా ఓ దళిత మహిళను మగ పోలీసులతో చిత్రహింసలకు గురి చేశారు. నిజం ఒప్పుకోవాలని తన కన్న కొడుకు ముందే తల్లిని దారుణంగా కొట్టారు కొట్టిన దెబ్బలకు బాధిత మహిళ స్పృహ తప్పి మూర్ఛపోగా పోలీస్ స్టేషన్ ఆవరణలోని ఫిర్యాదుదారుడితో బాధితురాలి తలకు, కాళ్లకు జండ్ బామ్ వ్రాయించారు. ఫిర్యాదుదారుడి కారులోనే బాధితులను అర్ధరాత్రి ఇంటికి హుటాహుటిన తరలించారు. ప్రస్తుతం దెబ్బలు తిన్న మహిళ తీవ్ర అస్వస్థతతో ఇంట్లో వేదన అనుభవిస్తుంది. ఇంత పెద్ద సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన తర్వాత కూడా విచారణ పేరుతో తీవ్రంగా హింసించి విచక్షణారహితంగా కొట్టిన సిఐ పై కేవలం బదిలీ అని ఉన్నతాధికారులు చేతులు దులుపుకోవడం సమంజసం కాదని అన్నారు. కావున ఇట్టి ఘటనపై ప్రభుత్వం మరియు పోలీస్ పెద్దలు తక్షణమే స్పందించి బాధిత మహిళకు న్యాయం చేయడంతో పాటు బాధితురాలు పట్ల అమానుషంగా ప్రవర్తించిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ తో పాటు మరో నలుగురు పోలీసులను వెంటనే విధుల నుండి తొలగించాలని చెశారు.

# రైతు రుణమాఫీ విషయంలో గద్వాల,అల్లంపూర్ నియోజకవర్గం రైతులు కర్నూల్ బ్యాంకులో తీసుకున్న రుణాలు కూడా ప్రభుత్వ మాఫీ చేయాలి

**- రైతులతో కలిసి కలెక్టరేట్ కు ర్యాలీ గా వెళ్లి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన**



**అక్షరవిజేత గద్వాల బ్యూరో:** గద్వాల నియోజకవర్గం మరియు అల్లంపూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల రైతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూల్ కెనారా,ఆక్సిస్ మరియు ఇతర బ్యాంకులో ఋురీణాలు తీసుకున్న వాటిని కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రైతులతో కలిసి కలెక్టరేట్ కు ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ని కలిసి వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ... గద్వాల,అల్లంపూర్ నియోజకవర్గ రైతుల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం విఫలమైందని బాసు హనుమంతు నాయుడు అన్నారు...జోగులాంబ గద్వాల జిల్లా రైతులు కర్నూలుకు దగ్గరగా ఉన్నందున గత 30 సంవత్సరములనుండి కర్నూలు కెనారా,ఆక్సిస్ మరియు ఇతర బ్యాంకులలో నందు,రుణములు తీసుకుంటున్నారు.గత కేసిఆర్ ప్రభుత్వంలో పంట రుణమాఫీ చేసినపుడు కూడా రైతులకు కర్నూలుకు చెందిన వివిధ బ్యాంక్షల్లో రుణమాఫీ అయింది...ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల ముందు రుణమాఫీ గురించి మ్యానిఫెస్టోలో చెప్పినప్పుడు ఇతర రాష్ట్రాలలో ఉన్న పంట రుణాలు చెల్లవని చెప్పలేదు కానీ ప్రభుత్వ రైతులకు ఎలాంటి రుణమాఫీ చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు...గత ప్రభుత్వములైన రుణమాఫీ,ఈ ప్రభుత్వంలో ఎందుకు ఋుణమాఫీ కావడం లేదని ప్రశ్నించారు.... వెంటనే జిల్లా రైతులు కర్నూల్ బ్యాంకులో తీసుకున్న ఋుణలను ప్రభుత్వం వెంటనే మాఫీ చేయాలని బాసు హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లెపాడు శంకర్ రెడ్డి,ఆత్మలింగారెడ్డి,భాస్కర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,అంగడి బసవరాజ్,శ్రీరాములు, కురవ పుల్లయ్య,మస్తాన్,తిరుమల్,కె. కృష్ణయ్య, చందు,బి. కృష్ణయ్య నాయుడు, శేషన్న,వెంకటస్వామి బసవరాజ్,కామేష్,పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు...



# స్వచ్ఛదనం పచ్చదనం సిద్దిపేట హరితవణం



**అక్షరవిజేత సిద్దిపేట :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం సిద్దిపేట పట్టణంలో అన్ని వార్డులలో ఉదయం 9 గంటలకు ప్రారంభించి నిర్వహించడం జరిగింది. చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు,వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు,ఇంచార్జ్ కమిషనర్ ప్రేరణ 31,16,32,33,34 వార్డులలో కౌన్సిల్ సభ్యులతో కలిసి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించటం జరిగింది.

స్థానిక నాయకులు, ఎస్ హెచ్ జి సభ్యులతో,యూత్ వార్డు సభ్యులు పట్టణ ప్రజలతో కలిసి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. వార్డులలో పర్యటిస్తు పట్టణ ప్రజలకు చెత్తను తడి,పొడి,హానికర చెత్తగా వేరు చేసి ఇవ్వాలని అవగాహన కల్పిస్తూ వార్డులో అక్కడక్కడ ఉన్నటువంటి చెత్తను తొలగించడం జరిగింది. వార్డులలో పట్టణ ప్రజలు సైతం స్వచ్ఛందంగా పాల్గొంటూ శ్రమదానం చేస్తూ పిచ్చి మొక్కలు, చీదు ,చెత్త తొలగించడం జరిగింది.

జనసాంద్రత ప్రదేశాల శుభ్రత మనందరి బాధ్యత, మన వీధి అద్దంలా ఉంటే మన ఆనందానికి హద్దులు ఉండవు, చెత్త సమస్యను పరిష్కరిద్దాం తెలుగు రాష్ట్రంలో పరిశుభ్రత వెలుగులు విరజిమ్ముదాం అంటూ పలు స్లోగన్లతో కూడిన ప్లే కార్డ్ లను ప్రదర్శిస్తూ ర్యాలీ తీసి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఎర్ర చెరువు కట్టమీద ఉన్నటువంటి ప్లాస్టిక్ కవర్ లను , పేపర్ , పిచ్చి మొక్కలు తొలగించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దోమలు, ఈగల వలన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపిస్తాయని కావున మన ఇంటిని మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మన ఇంట్లో ఉండే నీటి హౌజ్ లలో, పూల కుండీలలో మరియు ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అలా నీరు నిలువ ఉండడం వలన వాటిలో దోమ లార్వా వృద్ధి చెందుతుందని తద్వారా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపిస్తాయని కావున ఎప్పటికప్పుడు వాటిని శుభ్రం చేసుకోవాలని అవగాహన కల్పించారు.

వార్డులోని ప్రజల ఇళ్ళ వద్దకు వెళ్లి ప్రతిరోజు ఇంటి వద్దకు మున్సిపల్ చెత్త వాహనం వస్తుందా, మీరు చెత్తను వేరు చేసి ఇస్తున్నారా, రోజు ఉదయాన్నే నల్లాలు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ వలన జరిగే అనర్ధాలను వారికి వివరించి ప్లాస్టిక్ ను వాడకూడదని దాని వలన క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తాయని మనం కూరగాయల మార్కెట్ కు లేదా బయటికి వెళ్లినప్పుడు మన వెంట జ్యూట్ బ్యాగ్ లు, టిఫిన్ బాక్సులు గాని వెంట తీసుకువెళ్లాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

పట్టణంలో ఇప్పటికే అన్ని వార్డులలో అందుబాటులోకి తీసుకొచ్చినటువంటి స్టీల్ బ్యాంకులను పట్టణ ప్రజలు అన్ని శుభకార్యాలకు స్టీల్ బ్యాంకులను సద్వినియోగం చేసుకుంటున్నారని మిగతా వారు కూడా ప్లాస్టిక్ ప్లేట్లను, గ్లాస్ లను నిషేధిస్తూ ఇట్టి స్టీల్ బ్యాంకులను సద్వినియోగం చేసుకోవాలని



ప్రజలకు అవగాహన కల్పించారు.

ఇప్పటికే సిద్దిపేట పట్టణం ఎన్నో అవార్డులను పొందిందని సిద్దిపేటను స్వచ్ఛ సిద్దిపేట గా తీర్చి దిద్దుతూ మరిన్ని అవార్డులను పొందుటకు అందరూ కృషి చేయాలని , ఎక్కడలేని విధంగా మహిళల ఆరోగ్యం కొరకై సిద్దిపేట పట్టణంలో ఋతు ప్రేమ కార్యక్రమం సైతం నిర్వహించామన్నారు. పట్టణంలో వీధి కుక్కల బెడద తగ్గించుటకు అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రంలో వీధి కుక్కలకు జనన నియంత్రణ చేయడం జరుగుతుందని, చిన్న పిల్లలను ఒంటరిగా బయటికి పంపకూడదని , అవగాహన కల్పించారు.

అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత , సీజనల్ వ్యాధుల పట్ల వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్నటువంటి చెత్తను చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు, ఇంచార్జ్ కమిషనర్ ప్రేరణ విద్యార్థులతో మరియు ఉపాధ్యాయులతో కలిసి చెత్తను తొలగించటం జరిగింది.

కార్యక్రమంలో మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు.కౌన్సిల్ సభ్యులు బర్ల మల్లికార్జున్,మోయిజ్, బందారం శ్రీలత రాజు,కో ఆప్షన్ సభ్యులు సత్తయ్య,సయీద్, ప్రజాప్రతినిధులు గుడాల శ్రీకాంత్, బందారం రాజు,పాతూరి శ్రీనివాస్ మరియు మున్సిపల్ అన్ని విభాగాల ఉన్నతాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ పట్టణంలో స్వచ్ఛదనము పచ్చదనము కార్యక్రమం ప్రారంభం

**-పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన వివిధ రకాల వ్యాధులను నిర్మూలించవచ్చు**

**-ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి గన్ని సంచులు బట్ట బ్యాగులు వాడవలసిందిగా ప్రజలకు సూచన**

**-పురపాలక సంఘం చైర్ పర్సన్ శ్రీ దుర్గప్ప గారి అశోక్ గౌడ్**



**అక్షరవిజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సోమవారం నాడు నర్సాపూర్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛదనము పచ్చదనము కార్యక్రమ జరిగింది. పురపాలక సంఘం చైర్ పర్సన్ శ్రీ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్, సభ్యులు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు, పట్టణ ప్రముఖులు మరియు వివిధ పార్టీల నాయకులు కలిసి పురపాలక సంఘ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ చైర్ పర్సన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన వివిధ రకాల వ్యాధులను నిర్మూలించవచ్చునని, ప్రతి ఇంటి యజమాని విధిగా మొక్కలు పెంచడం వలన పచ్చదనం పెరిగి కాలుష్యము అరికట్టబడుతుందని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి గన్ని సంచులు బట్ట బ్యాగులు వాడవలసిందిగా ప్రజలకు సూచించారు. చెత్తను తడి పొడి చెత్తగా వర్గీకరించి సేంద్రీయ ఎరువులు తయారు చేయు విధంగా ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. చెత్తను రోడ్లపైన, బహిరంగ ప్రదేశాలలో పాడవేయకుండా స్వచ్ఛ ఆటోలలో వేసి పరిసరాల పరిశుభ్రతకు సహకరించవలసిందిగా ఆయన ప్రజలను కోరారు.

ఇట్టి కార్యక్రమంలో పురపాలిక కమిషనర్ శ్రీ జైత్ రామ్ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ సృజన, వార్డు కౌన్సిలర్లు శ్రీమతి సిద్ధిఖ, సంఘసాని సురేష్, పంబల్ల రాంచందర్, తంగేడుపల్లి సరిత, పంబల్ల లలిత, వివిధ పార్టీల నాయకులు, వైద్యశాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు, మెప్మా సిబ్బంది, పురపాలక సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



# రైల్వే స్టేషన్ పనులను పరిశీలించిన ఎంపీ పురందరేశ్వరి



**అక్షర విజేత, గోపాలపురం :** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను పర్యవేక్షించారు. సంబంధిత రైల్వే అధికారులతో పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. చేస్తున్న పనులు నాణ్యతగా వేగవంతంగా చేయాలని సూచించారు. ఎంపీ పురందేశ్వరి తో పాటుగా గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి దొడ్డి గర్ల సువర్ణరాజు ఉన్నారు అనంతరం రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ లో జరుగుతున్న పనులను ఎంపీ పురంధేశ్వరి తో గోపాలపురం నియోజకవర్గ. జనసేన పార్టీ ఇంచార్జ్. దొడ్డిగర్ల సువర్ణ రాజు సందర్శించారు.



# సిద్దేశ్వర్ ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం



**అక్షరవిజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని కందర్ పల్లి గ్రామంలో శ్రావణ మొదటి సోమవారం పురస్కరించుకొని సిద్దేశ్వర ఆలయంలో గ్రామస్తులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఈ ఆలయం ఎంతో మహిమ గలదని, పురాతమైనదని, కోరిన కోరికలు నెరవేర్చే మహిమగల ఆలయంగా ప్రఖ్యాతి గాంచింద న్నారు. శ్రావణమాసంలో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ అధ్యక్షులు శంకర్ పటేల్, ఉపాధ్యక్షులు నాగ్నాథ్, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ సంజు పటేల్, మాధారావ్ పటేల్, రోహిదాస్ పటేల్, భీం రావ్ పటేల్, హెచ్ హన్మంత్, మాజీ ఉప సర్పంచ్ పండరి, గ్రామ కార్యదర్శి పూజ గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మిడ్జిల్ మండల కేంద్రంలోని వేముల గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం



**అక్షరవిజేత జడ్చర్ల:** వేములగ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం తేదీ 5 నుండి 9 వరకు చేపట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని అవగాహన కల్పించుటకై వేముల గ్రామపంచాయతీ పరిధిలోని యుపిఎస్ వేముల పాఠశాల నుండి గ్రామపంచాయతీ లోని అన్ని పురవీధులు ర్యాలీగా వెళ్లడం జరిగింది. ఇట్టి ర్యాలీలో స్థానిక నాయకులు, మహిళ సంఘ లు, యూత్ వార్డు కమిటీ మరియు మహిళా సంఘాలు పాల్గొనడం జరిగింది ర్యాలీలు. సమావేశంలో వీధి కుక్కల బెడదపై పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించడం జరిగింది .ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పిచడం జరిగింది . ప్రాథమికోన్నత పాఠశాల లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు స్వచ్ఛద నం పచ్చదనంపై నిర్వహించడం జరిగింది మరియు వారికి హ్యాండ్ వాషింగ్ ప్రాముఖ్యత మరియు చేసుకునే విధానాన్ని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వేముల మాజీ సర్పంచ్ వార్డు సభ్యులు పాఠశాల సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ దేవయ్య సిస్టర్ నీలమ్మ అంగన్వాడి టీచర్స్ ఆశా కార్యకర్తలు కారోబార్ చంద్రశేఖర్ గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన సుంకవెల్లి సత్తిరాజు



**అక్షర విజేత, గోపాలపురం :** తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం. నియోజకవర్గ,,దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదానికి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి సామాజిక విశ్లేషకులు, మోటివేషనల్ స్పీకర్ సుంకవల్లి సత్తిరాజు సోమవారం బాధిత కుటుంబానికి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సుంకవల్లి సత్తిరాజు మాట్లాడుతూ తాను అందించిన సాయం ఆపదలో ఉన్నవారికి కొండంత అండ నిస్తుందని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తున్న గ్రామ ప్రజలు, వివిధ సంస్థలకు వారు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియ జేశారు. ఇటీవల. కేరళ రాష్ట్రం లోని వయనాడ్ ప్రకృతి విధ్వంసంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కేరళ ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళ మందించినట్టు సుంకవల్లి సత్తిరాజు పేర్కొన్నారు.

అక్షర విజేత
మంగళవారం 06 ఆగస్టు 2024

## బొమ్మనపల్లిలో స్వచ్ఛధనం పచ్చదనం ర్యాలీ





**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** ప్రభుత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించి ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు సోమవారం టేకులపల్లి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్ల కార్డులు పట్టుకొని ఈ ర్యాలీలో పాల్గొని తమ ప్రత్యేకతను చాటుకున్నారు. అందరూ కలిసి శ్రమ దానంతో ప్రధాన రహదారి వెంట పిచ్చి మొక్కలను తొలగించారు. బొమ్మనపల్లి పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారి వేమూరి రాజేష్, హైస్కూల్ హెచ్. ఎం. మంగీలాల్, ప్రైమరీ స్కూల్ హెచ్.ఎం. జ్యోతిరాణి, పంచాయతీ కార్యదర్శి సిద్ధాంతి చిట్టి, టీచర్స్ వీరన్న, శంకర్, నరసింహారావు, సీత, మాలతి, పద్మ, నీరజ, గ్రామ పెద్దలు దోర్నాల మోహన్ రావు, ధర్మయ్య, వరప్రసాద్, అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి, విజయ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది కమల, హారిక, సుజాత, ఈజీఎస్ సిబ్బంది, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు గ్రామస్తులు యువత పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి ప్రజల నీటి కష్టాలు తీరుస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్



**అక్షర విజేత జుక్కల్ :** కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి నియోజకవర్గం ఎల్లారెడ్డి మున్సిపాలిటీ ప్రజలు తాగు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం స్థానిక నాయకులు ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకురాగా ఏమ్మెల్యే వెంటనే స్పందించి ప్రత్యేక నిధులు కేటాయించి 2వ వార్డ్ బిసి కాలనీలో బోర్ వేయించడం జరిగింది. పుష్కలంగా నీళ్లు రావడంతో కాలని వాసులు ఏ మ్మెల్యే మదన్ మోహన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. తాగు నీటి సమస్యలు తీర్చడంతో కాలనీ వాసులు మిఠాయిలు పంచుకుని సంతోషం వ్యక్తం చేశారు

### ఉమ్యాజీ హెూటల్ కుళ్లిన పదార్థాలు

## రూ.2 వేలు జరిమానా



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి పట్టణం కమాన్ లోని ఉమ్యాజీ హెూటల్ లో కుళ్ళిన, వాసన పట్టిన సమోసా, పకోడి, కార బూందీ కుళ్లి దుర్వాసన వెదజల్లు తుందని ఫిర్యాదు రావడంతో మున్సిపల్ అధికారులు సోమవారం ఉమ్యాజీ హెూటల్ పై దాడి చేశారు. 2000 రూపాయలు జరిమానా విధించారు ఈ సందర్బంగా మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించి సమోసా, పకోడి తదితర పదార్థాలను పరిశీలించారు. సమోసాలు కుళ్లి , నల్లగా అయినట్లు, ఇతర ఆహార పదార్థాలు కూడా అలాగే ఉండడం వల్ల మొదటి సారిగా రూ. 2 వేల జరిమానా వేసినట్లు హెల్త్ ఆఫీసర్ శివ కుమార్ తెలిపారు. కుళ్లిన పదార్థాలను పడేశారు. ఇక ముందు ఇలా నాణ్యత లేకుండా ఎలాంటి పదార్థాలు విక్రయించ వద్దు కఠిన చర్యలు తీసుకుంటామని హెూటల్ యజమాని ని హెచ్చరించారు.

## నేడు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఎమ్మెల్యే

### మద్దిపాటి వెంకటరాజు



**అక్షర విజేత, గోపాలపురం :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం గోపాలపురం మండలం, గోపాలపురం, వేదుళ్ళ కుంట, గ్రామాల్లో మంగళవారం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సిబ్బంది తెలియజేశారు ఈ కార్యక్రమానికి అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నాయకులు పాల్గొవాలని కోరారు.

# తల్లిపాలే అమృతం



**అక్షరవిజేత బయ్యారం :** తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం అని ఐసీడీస్ సీడీపీఓ శిరీష అన్నారు. సోమవారం తల్లిపాల వార్షికోత్సవాల్లో భాగంగా బయ్యారం మండలం బాలాజీ పేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడీ టీచర్ గుగులోత్ సరోజ ఆధ్వర్యంలో బాలింతలకు, గర్భిణీలకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐసీడీస్ సీడీపీఓ హాజరై మాట్లాడుతూ... మండలంలో ఈనెల7వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లి పాల ప్రాముఖ్యత, తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. వైద్య ఆరోగ్య శాఖ తో పాటు స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతి రాజ్ శాఖల సమన్వయముతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలో తల్లి పసుపు రంగులోని చిక్కటి పాలు ముర్రుపాలు బిడ్డకు అమఅతం లాంటివి అని వివరించారు. తల్లి పాలు సంపూర్ణ ఆహారం అని అన్నారు. వీటిలో బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయనీ, అలాగే వ్యాధి నిరోధక శక్తి కలుగుతుందని చెప్పారు. బిడ్డకు మొదటి6నెలలు తల్లి పాలే సంపూర్ణ ఆహారమన్నారు. 6నెలలు దాటిన తరువాత తల్లి పాలతోపాటు అనుబంధ ఆహారం కూడా ఇస్తారని తెలిపారు. తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడతాయని తెలిపారు. పిల్లల మేధస్సు ను మెరుగుపరచడంలో తల్లి పాలు సహాయపడతాయన్నారు. ముఖ్యగా గర్భిణి స్త్రీ లకు, బాలింతలకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి లోను తల్లి పాల వారోత్సవాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సర్ధార్ బి పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ ఏఎన్ఎం ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

### స్వచ్ఛధనం పచ్చధనం కార్యక్రమంలో పాల్గొన్న

## జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



**అక్షర విజేత జుక్కల్ :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5 రోజుల స్వచ్ఛధనం పచ్చధనం కార్యక్రమాన్ని జుక్కల్ మండల కేంద్రంలో మొక్కలు నాటడం జరిగింది ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సోమవారం నుండి 9 వ తేదీ వరకు ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. జుక్కల్ నియోజకవర్గంలోని మండల కేంద్రాలతో పాటు, అన్ని గ్రామాల్లో చెత్తను తొలగించి, మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు .అధికారులు సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు.. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చెప్పారు. ప్లాస్టిక్ వాడకంతో వచ్చే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలన్నారు.. పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. ప్రజా ప్రతినిధులతో పాటు, యువజన స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. వన మహెూత్సవం ద్వారా ఖాళీ స్థలంలో మొక్కలు నాటాలన్నారు..

మానవ మనుగడకు పర్యావరణమే కీలకమని, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి స్వచ్ఛధనం – పచ్చధనం దోహదపడుతుందని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు.. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , అటవీ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..

అనంతరం మండల కేంద్రంలోని పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించారు. ప్రభుత్వ ఆసుపత్రిని పర్యవేక్షించి ప్రజలకు అందుతున్న వైద్య సేవల పట్ల ఆరా తీశారు..



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్పించాలి

### -పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ప్రతి గౌడ కులస్తుడు గర్వంగా నిర్వహించాలి



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** సర్వాయి పాపన్న గౌడ్ 374వ పోస్టర్ ఆవిష్కరణలో డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్, డాక్టర్ చిర్ర రాజు గౌడ్ భరతమాత ముద్దు..తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను నేటి తరానికి అందించాలంటే పాఠ్యాంశాలలో చేర్పించాలని, అలాగే ఆయన జయంతి ఉత్సవాలను ప్రతి గౌడ కులస్తుడు గర్వంగా నిర్వహించి..బహుజనుల సత్తా చాటాలని జై గౌడ్ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్, వరంగల్ కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ లు పిలుపునిచ్చారు. సోమవారం ఆగస్టులో నిర్వహించబోయే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి సందర్భంగా హన్మకొండ కేయూ మొదటి గేటు ముందు గౌడ సంఘం నాయకులతో కలిసి పాపన్న గౌడ్ జయంతి పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భరతమాతకు ముద్దుబిడ్డ..తొలి బహుజన చక్రవర్తి..బహుజనుల బాహుబలి..గౌడ కుటుంబంలో పుట్టిన కోహినూర్ వజ్రం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొగలుల అరాచకాలను ఎదిరించి..ఆనాటి సామాన్య ప్రజలను రక్షించిన వీరుడని, 21 కోటలను జయించి, గోల్కొండ ఖిల్లా గడీల నుంచి పరిపాలనను సాగించిన మహావీరుడు పాపన్న గౌడ్ అని అన్నారు. ఆయన చరిత్ర భావితరాలకు తెలియాలంటే ఉన్నత విద్యలో పాఠ్యపుస్తకాలలో ముద్రించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పాపన్న గౌడ్ పుట్టిన నేల అయినటువంటి కిలాశాపురం జనగామ జిల్లాలో ఉంది కాబట్టి..ఆ జిల్లాకు పాపన్న గౌడ్ పేరును నామకరణం చేయాలన్నారు. అలాగే హైద్రాబాదులోని రవీంద్ర భారతిలో ఆగస్ట్ 11న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి ప్రతి గౌడ కులస్తుడు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### స్వచ్ఛదనం పచ్చదనం అవగాహన ర్యాలీలో పాల్గొన్న

## వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 25వ వార్డు, చైర్ పర్సన్ సొంత వార్డులో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ర్యాలీతో ప్రారంభించారు. ఈ ర్యాలీలో వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ పాల్గొని.. స్వచ్ఛదనం పచ్చదనంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక నాయకులు, శానిటేషన్ ఇంచార్జ్ ఎస్సై యేసు, మున్సిపల్ సిబ్బంది రామకృష్ణ, వినోద్, మహిపాల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీనివాస్, నారాయణ స్కూల్ విద్యార్థులు,



కాలనీ వాసులు పాల్గొన్నారు.

# 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- కలెక్టర్ పమేల సత్పతి**






**అక్షర విజేత,మానకొండూరు:** కరీంనగర్ జిల్లా, మానకొండూరు మండలం, అన్నారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, జిల్లా కలెక్టర్ అన్నారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో రోజు వారీగా చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలన్నారు. అన్నారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వార్డు ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. స్వయం సహాయక సంఘాలతో సమావేశాలు నిర్వహించి అందరినీ భాగస్వాములను చేయాలని సూచించారు. వ్యక్తిగత పరి శుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్టాండ్‌లలో పారిశుధ్యం పనులు చేపట్టడంతో పాటు, ప్రతీ శుక్రవారం డ్రైడేగా పాటిస్తూ మురుగు కాలువలను శు భ్రం చేయించాలని ఆదేశించారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో అయిల్ బాల్స్ వేసి దోమల వృద్ధిని అరికట్టాలన్నారు. 'స్వచ్ఛ దనం-పచ్చదనం' కార్యక్రమంపై విద్యార్థులకు వ్యాసం, పద్యం, గేయా రచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించాలని సూచించారు. వన మహోత్సవంలో భాగంగా గ్రామంలో అధికసంఖ్యలో మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ ఇంటికి ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేయాలని చెప్పారు. కుక్కలు, కోతుల బెడద ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలను, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. ప్రకృతి వనాల్లో చనిపోయిన మొక్కలను తొలగించి కొత్తవి నాటాలని సూచించారు.

# 23వ వార్డు మారుతి నగర ప్రజల సమస్య తీర్చిన ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన

## అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానంద యాదవ్.



**అక్షర విజేత మందమర్రి. :** మందమర్రి పట్టణానికి చెందిన 23వ వార్డు మారుతి నగర్ లో స్థానిక ఎమ్మెల్యే ఎలక్షన్లో భాగంగా మారుతి నగర్ లో ప్రచారం చేస్తుండగా అక్కడి ప్రజలు మా కాలనీలో నీటి సమస్య కరెంటు సమస్య డ్రైనేజీ సమస్య లు చాలా ఉన్నాయని. ఈసారి మీరు ఎమ్మెల్యే అయిన తర్వాత మా సమస్యలు తీర్చాలని కోరారు దానికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా నేను ఎమ్మెల్యే అయిన తర్వాత మీకు ఈ పనులన్నీ చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే అయిన తర్వాత స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అఖిల భారత యాదవ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బండి సదానందం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ మారుతి నగర్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నీటి సమస్య కరెంటు సమస్య డ్రైనేజ్ సమస్యలను తీర్చడం జరిగింది దానికి స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బండి సదానంద మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ ఆధ్వర్యంలో ఇటు చెన్నూరు నియోజకవర్గానికి అటు పెద్దపెల్లి పార్లమెంట్ ప్రజలందరి సమస్యలను తీరుస్తున్నారని అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో బెంచీలు గాని బోర్లు గాని మరుగుదొడ్లు ఇలాంటి సమస్యలను ఎన్నో సేవా కార్యక్రమాలు విశాఖ ట్రస్టు ద్వారా చేయడం జరిగింది. వారు ముందు ముందు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ప్రజల ఆశీస్సులు 23వ వార్డు మారుతి నగర్ ప్రజల సమస్య తీర్చిన ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన: అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానంద యాదవ్.

**మెట్రో న్యూస్ మందమర్రి.**

మందమర్రి పట్టణానికి చెందిన 23వ వార్డు మారుతి నగర్ లో స్థానిక ఎమ్మెల్యే ఎలక్షన్లో భాగంగా మారుతి నగర్ లో ప్రచారం చేస్తుండగా అక్కడి ప్రజలు మా కాలనీలో నీటి సమస్య కరెంటు సమస్య డ్రైనేజీ సమస్య లు చాలా ఉన్నాయని గత టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దృష్టికి ఎన్నోసార్లు తీసుకువెళ్లగా ఆయన పట్టించుకోలేదని ఈసారి మీరు ఎమ్మెల్యే అయిన తర్వాత మా సమస్యలు తీర్చాలని కోరారు దానికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా నేను ఎమ్మెల్యే అయిన తర్వాత మీకు ఈ పనులన్నీ చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే అయిన తర్వాత స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అఖిల భారత యాదవ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బండి సదానందం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ మారుతి నగర్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నీటి సమస్య కరెంటు సమస్య డ్రైనేజ్ సమస్యలను తీర్చడం జరిగింది దానికి స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బండి సదానంద మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ ఆధ్వర్యంలో ఇటు చెన్నూరు నియోజకవర్గానికి అటు పెద్దపెల్లి పార్లమెంట్ ప్రజలందరి సమస్యలను తీరుస్తున్నారని అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో బెంచీలు గాని బోర్లు గాని మరుగుదొడ్లు ఇలాంటి సమస్యలను ఎన్నో సేవా కార్యక్రమాలు విశాఖ ట్రస్టు ద్వారా చేయడం జరిగింది. వారు ముందు ముందు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ప్రజల ఆశీస్సులు పొంది అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ఎప్పుడు బాగుండాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో. మారుతి నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదరించండి అండగా ఉంటా

**-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష బరిలో కందుకూరి ప్రదీప్**



**అక్షరవిజేత బయ్యారం :** బయ్యారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పదవి కోసం రేసులో ఉన్నట్టు కందుకూరి ప్రదీప్ ప్రకటనలో తెలిపారు.బయ్యారం మండల యువత భవిష్యత్ కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. బయ్యారం మండల యువతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు.మండలంలోని 29 గ్రామ పంచా యితీలకు సంబంధించిన యువతి,యువకులు నాకు మద్దతు తెలిపి మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరుకుంటున్నట్టు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.బయ్యారం మండల యువత కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు.

# క్లీన్ అండ్ గ్రీన్, స్వచ్ఛదనం - పచ్చదనం

**-అప్పంపల్లి ప్రత్యేక అధికారి డి. శ్రీశైలం.**



**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా,మరికల్ మండలంలోని అప్పంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, శ్రీశైలం,గ్రామ కార్యదర్శి,జ్యోతి,మాజీ సర్పంచ్, మాజీ వార్డ్ మెంబర్లు,అంగన్వాడీ టీచర్లు.ఆశ వర్కర్లు,ఉపాధ్యాయులు.మహిళా సంఘం సభ్యులు.హెల్త్ డిపార్ట్మెంట్, గ్రామంలో గల పాఠశాల విద్యార్థులు స్వచ్ఛదనం- పచ్చదనం. కార్యక్రమంలో భాగంగా వీధుల వెంబడి ర్యాలీ నిర్వహించడం జరిగినది.స్వచ్ఛదనం పచ్చదనం అనే స్లోగన్లతో ర్యాలీ చేయడం జరిగినది.ఈ ర్యాలీ అనంతరం.గ్రామపంచాయతీ కార్యాలయంలో, గ్రామసభ నిర్వహించడం జరిగినది.ఇట్టి గ్రామసభలో.మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వినియోగం విషయం గురించి మాట్లాడుతూ.ప్లాస్టిక్ కవర్లు తయారి కంపెనీలను ముందుగా బందు చేయించాలని వారు అభిప్రాయపడ్డారు.గ్రామ స్పెషల్ ఆఫీసర్. దండు శ్రీశైలం మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ఈరోజు నుండి 9వ తేదీ వరకు అనగా 5 రోజులు మీ గ్రామంలో మీరే మీ ఇళ్లను శుభ్రంగా ఉంచుకోవాలని నీటి తొట్లలో నీటిని నిలువ ఉంచరాదని గ్రామంలో ప్రతి ఒక్కరు చెట్లను పెంచాలని చెట్లను నరకరాదని గ్రామంలో గల వీధులను శుభ్రంగా ఉంచుకోవాలని తెలియ జేశారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జ్యోతి మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి గ్రామస్తులు మల్టీపర్పస్ వర్కర్స్, తదితరులు పాల్గొనడం జరిగినది.

# విద్యార్థులకు మహిళ చట్టాలపై అవగాహన



**అక్షర విజేత కృష్ణ :** మాగనూరు మండలంలోని వడ్వాట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు మరియు తదితర అంశాలపై విద్యార్థుల కు అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బలరాజు, సమీనా, చెన్నయ్య మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యుక్తవయసులో ఉన్న తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ గమ నిస్తూ ఉండాలని, బాల్యవివాహలను ప్రోత్సహిం చరాదని అలాంటివారు ఎవరైనా ఉంటే షి టీమ్, సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. విద్యార్థులు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైనా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ మరియు భద్రత కొరకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి పిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మంచిగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా జాగ్రత్త లు పాటించాలని కోరారు. పోలీసు శాఖ తరపునే కాకుండా ఇతర శాఖల ఆధ్వర్యంలో కూడా ఇకపై నిత్యం ఇలాంటి అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108, 100,112 లకు ఫోన్ చేసి పోలీసు మరియు ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధిం చేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షి టీమ్ పోలీసులు బల రాజ్, సమీనా, చెన్నయ్య, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

# వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన అసెంబ్లీ స్పీకర్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ నియోజకవర్గంలో సోమవారం రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, రెవెన్యూ, గృహ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు 60 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి నుండి రాళ్లచిట్టంపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు 12 కోట్ల వ్యయంతో,

వికారాబాద్ పట్టణ కేంద్రంలో 4 సూటెడ్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణానికి 6 కోట్ల వ్యయంతో అదేవిధంగా మర్పల్లి నుండి కోట్ పల్లి వరకు వివిధ అనుసంధాన రోడ్ల నిర్మాణానికి 42 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణ పనుల శంకుస్థాపనలు గావించారు.

ముందుగా జిల్లా పర్యటన విచ్చేసిన శాసనసభ సభాపతి, మంత్రికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సభాపతి, మంత్రి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ కార్యక్రమ్మాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి హరిచందన, ఇంజనీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్, ఎస్ ఈ వసంత నాయక్ , ఇంచార్జ్ ఇఇ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వైస్ చైర్మన్ శంషాద్ బేగం, వివిధ శాఖల అధికారులు , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రావణ మాస పూజలు



**అక్షర విజేత కొండపాక :** కుకునూరు పల్లి మండల కేంద్రంలో ఉమ్మడి కొండపాక మండల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శ్రావణ సోమవార పర్వదినాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుకునూరుపల్లి గ్రామీణ వికాస్ బ్యాంకు ముందు అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో 300 మందికి అన్నదానం నిర్వహించి నారు .ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా విభాగం సభ్యులు మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగినది

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సాధించాలి

**– జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**



**అక్షర విజేత/మరికల్/ ధన్వాడపేట:** ప్రజావాణి కి వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 39 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( రెవెన్యూ)అశోక్ కుమార్, ఆర్. డి. ఓ. మధు మోహన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ





**అక్షరవిజేత,మానకొండూరు:** మధ్య మానేరు రిజర్వాయర్ నుండి అన్నపూర్ణ రిజర్వాయర్ కు నీటి పంపింగ్ ను స్థానిక శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం రోజున స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. శ్రీరాజరాజేశ్వర మధ్య మానేరు రిజర్వాయర్ నుండి, ఇల్లంతకుంట మండలం, అనంతగిరి గ్రామంలోని అన్నపూర్ణ రిజర్వాయర్ లోకి రెండు మోటార్ లు ఆన్ చేసి నీటి పంపింగ్ కార్యక్రమాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. రెండు పంపుల ద్వారా 6,400 క్యూసెక్కుల నీటిని అన్నపూర్ణ రిజర్వాయర్ లోకి పంపింగ్ చేయబడుతుందని అన్నారు. ఈసారి ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడం వల్ల ఎగువన ఉన్న ప్రాజెక్టుల నుండి నీటి పంపింగ్ చేపడుతున్నామని, అన్నపూర్ణ రిజర్వాయర్ ని నింపి ఇక్కడి ప్రాంత ప్రజలకు నీరు అందించిన తర్వాతనే దిగువకు నీటిని పంపించాలని ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గత యాసంగిలో ఇక్కడి నీటిని ఇతర ప్రాజెక్టులకు పంపించడం రైతులకు చాల ఇబ్బంది జరిగిందని, కాబట్టే మళ్ళీ అటువంటి తప్పు జరగకుండా చూడాలని అధికారులని అదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలి

**–మరికల్ మండల కేంద్రంలో వాల్పోస్టర్ ఆవిష్కరణ..**



**అక్షర విజేత/మరికల్/ధన్వాడ:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చినటువంటి అవాగ్ధానాలను వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు పి రామాంజనేయులు డిమాండ్ చేశారు అర్హులైన వారందరికీ రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు 2500 రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణమాఫీ వ్యవసాయ కార్మికులకు 12,000 స్కాలర్ ఫీజులు ఫీజు రీయింబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లించాలి ధరణి సమస్యను పరిష్కరించాలని అన్నారు డిమాండ్ల సాధన కోసం ఈనెల 8 తారీఖున చలో కలెక్టరేట్ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు అబ్దుల్ మండల నాయకులు రామ్మోహన్ చెన్నయ్య రాజు అనిల్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి చెప్పినా అధికారులు మారరా?

**–జిల్లా బిజెపి అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్**



**అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ:** ఉమ్మడి జిల్లా పరిధిలో పార్లమెంట్ పరిధిలోని అధికారిక కార్యక్రమాలలో ప్రోటోకాల్ ను పాటించకపోవడం దారుణమని ఎంపి డి కే అరునమ్మ చెప్పినా అధికారులు మారకపోవడం సరికాదని జిల్లా బిజెపి అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్.ఒక ప్రకటనలో పేర్కొన్నారు, ప్రోటోకాల్ కు విరుద్ధంగా ఎక్కడికక్కడ ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి తో పాటు ఆయా మండలాలలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఏ పార్టీ వారు ఉన్నప్పటికీ వారి పరిధిలోని ప్రారంభోత్సవాలకు గాని శంకుస్థాపనలకు గాని రాజకీయాలకు అతీతంగా ఆయా కార్యక్రమాలలో శిలాఫలకాలపై వారి వారి పేర్లు వేయడం సంబంధిత అధికారులు, జిల్లా స్థాయి కలెక్టర్లు చూడాల్సిన బాధ్యత అన్నారు. కానీ గత కెసిఆర్ ప్రభుత్వంలో మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఒక పార్లమెంట్ మెంబర్ డీకే అరుణమ్మ తో ప్రోతో కాల్ రగడ ప్రారంభమైతే సోమవారం మహబూబ్నగర్ నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి పేర్లు,ఫోటో వేయకపోవడంతో పరాకాష్టకు చేరిందన్నారు ఈ బాధ్యతను ఎమ్మెల్సీ పరిధిలోని జిల్లాల కలెక్టర్లు సరి చూసుకునే అవసరం ఉందని ఒకవేళ చూసుకోకపోతే భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఈ విషయాన్ని ఆయా కలెక్టర్లపై కేంద్ర ప్రభుత్వం వరకు పోవడానికి కూడా సిద్ధంగా ఉందని హెచ్చరించారు. గతంలో పార్లమెంట్ ఎన్నికలు తర్వాత కొత్తగా ఎన్నికైన పాలమూరు ఎంపీ పేరు తో మొదలైన ప్రోటోకాల్ రగడ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి పేరుతో పరాకాష్టకు చేరిందన్నారు. వీటిని ఇక ముందు ముందు ఆయా జిల్లాల కలెక్టర్లు సరిచూసుకోకపోతే ఈ విషయాలపై పార్టీల రగడాలు మొదలయ్యే ప్రమాదం ఉందనీ కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

## రైతులకు న్యాయం చేయాలి

**–బాటకు హద్దులు పెట్టాలి – వెలికట్ట సిపిఎం కమిటీ డిమాండ్**



**అక్షర విజేత కొండపాక :** వెలికట్ట శివారులోని రైతులకు బాటలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బాటకు సర్వే చేసి హద్దులు చూపెట్టాలని సిపిఎం వెలికట్ట గ్రామ కమిటీ డిమాండ్ చేస్తూ సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల నరసయ్య మాట్లాడుతూ వెలికట్ట ఊర చెరువు నుండి మొదలుకొని విశ్వనాథ్ పల రవీందర్ నగర్ బిటి రోడ్డు వరకు రైలు కట్టకింద గతంలో బాట ఉండేది ఆ బాట రైలు కట్టకింద పోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రైలు కట్ట కింద నుండి బాట తీస్తామంటే కొందరు స్వార్ధ పూరితంగా అట్టి బాటను సాగు చేయడంతో బాట లేకుండా పోయిందని అన్నారు వెంటనే అధికారులు స్పందించి రైలు కట్ట కింద నుండి బాటకు సర్వే చేసి హద్దులు నిర్మించి ఇవ్వగలరని కోరారు లేనిపక్షంలో గ్రామ రైతులతో ఆందోళనకు దిగవలసి వస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కనకయ్య సిఐటియు నాయకులు బర్మ కొమురయ్య రైతులు పెరుగు అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## నేటి నుంచి వేములవాడలో బ్రేక్ దర్శనాలు







**అక్షర విజేత వేములవాడ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రము ఖ శైవక్షేత్రమైనా వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల సౌకర్యార్ధం ఈరోజు నుండి బ్రేక్ దర్శనాలు ఏర్పా టు చేస్తున్నట్లు ఆలయ ఈ ఈ రాజేష్ తెలిపారు. ఇక్కడ శివుడు.. రాజరాజే శ్వరుడిగా భక్తులకు దర్శనం ఇస్తారు. సోమవారంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. శ్రావణ మాసం, కార్తీక మాసం, శివరాత్రి సమయంలో ఇసుకవేస్తే రాలనంత జనం ఉంటారు. ఆ పరమశివుడిని దర్శించు కొని తరిస్తుంటారు. ఏటేటా భక్తుల రద్దీ పెరుగుతూనే ఉంది. తిరుమలలో భక్తుల కోసం స్పెషల్ ఎంట్రీ దర్శన టికెట్ ఉంటుంది. ఒక్కొక్కరికి రూ.300 తీసుకొని, స్పెషల్ దర్శన టికెట్ ఇస్తారు. టీటీడీ యాప్, ఆన్ లైన్లో మాత్రమే టికెట్ బుక్ చేసుకునే అవకాశం ఉంది. వేములవాడలో భక్తుల రద్దీ పెరుగుతోంది. ఆ క్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే వీటీఏడీఏ అధికారులతో సమావేశం నిర్వహించారు. బ్రేక్ దర్శన టికెట్ అమలు చేయాలని ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం ప్రతిపాదనలను దేవదాయశాఖ కమిషనర్కు పంపించారు. ఆమోదం తెలుపడంతో ఈ రోజు నుంచి ప్రారంభం అయ్యింది. బ్రేక్ దర్శనం కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. ఉదయం 10.15 గంటల నుంచి 11.15 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు బ్రేక్ దర్శన సమయం అని వైటీడీఏ పాలకవర్గం ప్రకటించింది. ప్రతి రోజు 300 వందల మంది నుంచి 500 మంది వరకు బ్రేక్ దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేశారు. బ్రేక్ దర్శనం కోసం ఒక్కొక్క రికి రూ.300 టికెట్ తీసు కొని, ఆ టికెట్పై లడ్డూ ఉచితంగా అందజేస్తారు బ్రేక్ దర్శనం కోసం టైమ్ కేటాయించడంతో ఆ సమయంలో భక్తులు దర్శించుకునే వీలు ఉంది. మిగతా భక్తుల రద్దీ కూడా తగ్గుతుందని పాలకమం డలి అంచనా వేసింది. ఈ రోజు నుంచి శ్రావణ మాసం ప్రారంభం కావడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండనుంది. ఆ క్రమంలో వీఐపీ బ్రేక్ దర్శనం ప్రవేశ పెట్టారు.

### శ్రీశైలం మల్లన్న సేవలో

## మంత్రి పొన్నం ప్రభాకర్



**అక్షరవిజేత, శ్రీశైలం :** శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని సోమవారం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ రాజగోపురం వద్ద అర్చక స్వాములు,వేద పండితులు,అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతర స్వామివారి శేషవస్త్రం, చిత్రపట జ్ఞాపిక, లడ్డూ ప్రసాదాలు అందజేయడం జరిగింది.

## 8న సమ్మెను జయప్రదం చేయండి

### ఒక్కరోజు సఫాయి బందు



**అక్షర విజేత కొండపాక :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున డిపిఓ దేవకీదేవికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా (సిఐటియు) గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు.బకాయి వేతనాల పేరుతో విడుదల చేసిన గ్రాంట్ ను కార్మికులందరికీ పూర్తిగా చెల్లించాలని కోరారు. కార్మికులకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలని,పి.ఆర్.సి పరిధిలోకి తీసుకురావాలని కోరారు.జీవో 51 సవరించి పాత పద్ధతి ప్రకారం కార్మికులను కొనసాగించాలి అన్నారు. ప్రమాదంలో మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షలు ప్రభుత్వమే ఇవ్వాలన్నారు.సహజ మరణానికి ఐదు లక్షలు ఇచ్చి దహన సంస్కరణలకు పదివేలు కాకుండా కనీసం 30వేలు ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఇతర సమస్యలు పరిష్కరించాలని 8న జరిగే సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య పాల్గొన్నారు.

# వాయనాడ్ వరద బీభత్సవాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి

**-వరద బాధితులను ఆదుకునేందుకు ప్రజలు విరి విరిగా విరాళాలు ఇవ్వండి -ఆపదలో ఉన్న వయనాడ్ ప్రజలకు అండగా నిలుద్దాం**

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు - జిల్లా లో ప్రజల నుండి సేకరించి విరాళాలను సిపిఎం రాష్ట్ర అందజేత**



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** కేరళ రాష్ట్రంలోని వాయనాడ్ లో వర్షాల కారణంగా కొండ చర్యలు విరిగిపడి వందలాది మంది మరణించి, వేలాది మంది నిరాశ్రయులు అయినందున కేంద్రం వెంటనే జాతీయ విపత్తుగా ప్రకటించి వాయనాడ్ ప్రజలను ఆదుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు డిమాండ్ చేశారు . ఈరోజు సేకరించిన విరాళాలను చుక్క రాములు ద్వారా రాష్ట్ర కేంద్రానికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ వరద బీభత్సంతో వాయనాడ్ అతలాకుతలం అయ్యింది అన్నారు . పర్యాటక కేంద్రంగా ప్రఖ్యాతి గాంచిన వాయనాడ్ ఇలాంటి స్థితిలో ఉండటం బాధాకరం అన్నారు . ఈ సమయంలో కేరళకు అండగా నిలబడాల్సిన కేంద్ర ప్రభుత్వం బాధ్యత రహితంగా వ్యవహరిస్తుందని మండి పడ్డారు. ఈ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించి వాయనాడ్ ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో వరద బాధితులకు ప్రజలనుండి సేకరించిన విరాళాలు పార్టీ రాష్ట్ర కమిటీ ద్వారా వరద బాధితులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య, మానిక్, సాయిలు, ఆఫీస్ కార్యదర్శి పి.కృష్ణ తది తరులు పాల్గొన్నారు.

# అధికారులు వెంటనే స్పందించి ఇండ్ల స్థలాల పొజిషన్ చూపించాలి

**-కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించిన ఎల్లకొండ గ్రామస్తులు**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తమకు కేటాయించిన ఇండ్ల స్థలాల పొజిషన్ ను వెంటనే చూయించాలని ఎల్లకొండ గ్రామానికి చెందిన ప్రజలు సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎల్లకొండ గ్రామానికి చెందిన బాధితులు మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా నవాబ్పేట్ మండల పరిధిలోని మైతాఫ్ ఖాన్ గ్రామ శివారులో సర్వేనెంబర్ 402 లో 2008 సంవత్సరంలో ఎల్లకొండ గ్రామానికి చెందిన పేదవారికి అప్పటి ప్రభుత్వం ఇండ్ల స్థలాలను కేటాయించి సర్టిఫికెట్ ను ఇచ్చారని పేర్కొన్నారు. ఇండ్ల స్థలాలను కేటాయించిన ఫైల్ కు ఫైల్ నెంబర్ బి/458/08గా నమోదు చేశారని అన్నారు. అప్పటి ఎమ్మార్వో లేఔట్ చేసి లబ్ధిదారులకు పొజిషన్ చూపించలేరని, పలుమార్లు ఎమ్మార్వో కార్యాలయంలో చెప్పిన అధికారుల స్పందన లేదని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై ఎస్సీ, ఎస్టీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని అయినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి



నిరుపేదలైన ఎల్లకొండ గ్రామానికి చెందిన ప్రజలకు వెంటనే ఇండ్ల స్థలాల పొజిషన్ చూపించాలని పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎల్లకొండ గ్రామానికి చెందిన గాలయ్య, జంగయ్య, నర్సింలు, మల్లేష్, పరమేష్, కిష్టయ్య, తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**సమాచార, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన టియుడబ్ల్యూజె-ఐజెయు నాయకులు**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలో పనిచేసే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర సమాచార, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి టియుడబ్ల్యూజె-ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్ కోరారు. సోమవారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తో కలిసి జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన ఆయన కు వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని జర్నలిసస్టుందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టిసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి జర్నలిస్టులకు అనుమతి ఇవ్వాలని కోరారు. అదేవిధంగా జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి మంత్రి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, టియుడబ్ల్యూజె-ఐజెయు రాష్ట్ర నాయకులు పలుమార్లు తనను కలిశారని, త్వరలో తగిన చర్యలు



తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, తాండూర్ ఎంఎల్ఎ మనోహర్ రెడ్డి, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు ఆర్ఎం గిరీశ్వర స్వామి, సీనియర్ జర్నలిస్టులు ప్యాట రవి, షఫీ, మహేందర్, వైద్యనాథ్, మహేష్, గైబుల్, బాలయ్య, సత్యం, అశోక్, వెంకటేష్, శ్రీకాంత్, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా నడికూడా మండలం నడికూడా లో సొంత భవనంతోనే పోలీస్ స్టేషన్ వెంటనే ఏర్పాటు చేయాలి



**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు భారతీయ జనతా పార్టీ నడికూడా మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మండలంలోని సమస్యలపై ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ నియోజకవర్గం ప్రభారీ డాక్టర్ పెసురు విజయ్ చెందర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ నడికూడా లో సొంతభవనంతోనే పోలీస్ స్టేషన్ వెంటనే ఏర్పాటు చేయాలన్నారు నడికూడా మండల పరిధిలోని నాలుగు గ్రామాలు దామెర పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్నాయి వాటిని కూడా నడికూడా పోలీస్ స్టేషన్లో కలపాలి నడికుడా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరిధిని శాయంపేట నుంచి నడికుడకు లేదా పరకాల పోలీస్ స్టేషన్కు తీసుకురావాలి మండల ఏర్పాటు చేసి ఆరేండ్లు దాటిన ఇప్పటివరకు ఎంపీడీవో సొంత భవనం లేదు మరియు ఏ ఆఫీసులో కూడా సిబ్బంది పూర్తిస్థాయిలో కూడా లేరు అన్నారు మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని వెంటనే ఏర్పాటు చేయాలి కంఠత్మకూర్ హై లెవెల్ బ్రిడ్జ్ త్వరగా పూర్తి చేయాలి ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ రావు,కాచం గురు ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజవీరు,కొత్తగూడెం ప్రభారి దేవునిరి మేఘనాథ్, మండల అధ్యక్షులు గోగుల రాజి రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మార్త రాజభద్రయ్య,అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్,పట్టణ అధ్యక్షులు మార్తా



బిక్షపతి,మండల ప్రధాన కార్యదర్శులు గొనేల కోటేశ్వర్,బనాల శ్రీనివాస్,దండు సురేష్,ఎరుకల దివాకర్,నల్ల ప్రవీణ్ కుమార్,హరికృష్ణ,మోతే సుదర్శన్ రెడ్డి, జల ఇంద్రసేనారెడ్డి,సల్పాల సురేష్, మొర్రి మొగిలి,కృష్ణారెడ్డి, కృష్ణకర్,బండ రాంప్రసాద్, అల్లం వజ్రం,వెంకన్న, బండ్ల వేణు, కాసగాని రాజ్ కుమార్,కాసగాని సాయి కుమార్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

**స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్**




**అక్షర విజేత కొండపాక :** పచ్చదనం పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఆ దిశగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు విధులను పరిశీలించి ప్రజలకు సూచనలు చేశారు. ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి ఉండాలని చెప్పారు. గ్రామంలో మురికి కాలువలను శుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలను పరిశు భ్రతతో ఉంచాలన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలన్నారు. గ్రామంలోని పలు వీధులను పరిశీలించి పాఠశాలలో శ్రమధానం నిర్వహించారు. అనంతరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులను అంశాలపై ప్రశ్నలు అడిగారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్ ప్రియదర్శిని పలువురు జిల్లా ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# దళిత మహిళపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**-దాడి చేసిన పోలీసులను డిస్మిస్ చేయాలి**

**-ధర్మ సమాజ్ పార్టీ స్టేట్ సెక్రటరీ అన్నెల లక్ష్మణ్**

**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** షాద్ నగర్ లో దళిత మహిళపై పోలీసులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర సెక్రటరీ అన్నెల లక్ష్మణ్ అన్నారు. సోమవారం అయినా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ షాద్ నగర్ పోలీసులు ఏలాంటి తప్పు చేయకున్న దళిత మహిళను తీవ్రంగా కొట్టి హింసించడాన్ని ఆయన ఖండిస్తూ మాట్లాడారు. ఏదైనా తప్పు చేస్తే చట్టం ప్రకారం కేసు నమోదు చేసి విచారణ జరపాల్సి ఉండగా కేసు నమోదు చేయకుండానే థర్డ్ డిగ్రీ ఒక మహిళ అని చూడకుండా తీవ్ర హింస పెట్టిన పోలీస్ అధికారిని కఠినంగా శిక్షించడంతోపాటు ఆయనను ఉద్యోగం నుండి డిస్మి స్ చేయాలని డిమాండ్ చేసశారు . ఇలాంటి తప్పులు మరోసారి పునరావృతమైతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీలు



నిరుపేదలైన దళిత గిరిజనలపై దాడులు బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని అధికమయ్యాయని అందుకే మన బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యంతోనే మనకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి , జిల్లా కార్యదర్శి ఈశ్వర్, రమేష్ , ధనరాజ్, హనూక్, సంగయ్య, శ్రీనివాస్,ధర్మ సమాజ్ పార్టీ సంగారెడ్డి జిల్లా సభ్యుడు గడ్డమీది విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమాచార పుస్తకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**అక్షరవిజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి :** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సమాచార పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు అవుతున్న పథకాలకు సంబంధించిన గణాంక డేటాను శాస్త్రీయంగా, పద్ధతిగా సమీకరించి, వార్షిక పురోగతిని ప్రతిబింబిస్తూ అందించడం జరిగిందని తెలిపారు. ఈ పుస్తకం జిల్లా అధికారులు, పరిశోధన విద్యార్థులకు ఎంతో ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు , ఆర్. డి.ఓ రామ్ చందర్, జెడ్పి సి.ఈ.ఓ కాంతమ్మ, సీపీవో లక్ష్మణ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి రమేష్ బాబు , డీపీవో వెంకట్ రెడ్డి , జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, చేనేత మరియు జౌళి శాఖ ఎ.డి గోవిందయ్యా, జిల్లా క్రీడా అధికారి బి.యస్. ఆనంద్ ,తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**: జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి :** అంగన్వాడి భవనాల్లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు అంగన్వాడి భవనాల్లో పనుల పురోగతి పై సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని మండల్లాలో ఎంపిక చేసిన అంగన్వాడి భవనాలకు కలరింగ్ తో పాటు ఆకర్షణీయమైన పెయింటింగ్ పనులను త్వరితగతన పూర్తి చేసి అందంగా తీర్చిదిద్దాలనన్నారు. మండలాల వారీగా అంగన్వాడి భవనాలలో పనులు ఎన్ని పూర్తి అయ్యాయి, ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సెంటర్ లో త్రాగు నీటితో పాటు మరుగుదొడ్డి పనులను పూర్తి చేయాలనీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీధర్, పంచాయతీ రాజ్ ఈ.ఈ విజయ్ కుమార్, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు ,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు
# అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్**



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుండి మొత్తం (28) దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు , ఆర్.డి.ఓ. రామ్ చందర్, జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలవారోత్సవాలు భాగంగా
# ర్యాలీ నిర్వహించిన అంగన్వాడి సిబ్బంది



**అక్షర విజేత నాదెండ్ల ఎడ్లపాడు :** ఐసిడిఎస్ ప్రాజెక్టు నాదెండ్ల పరిధిలో యడ్లపాడు మండలం నందు ఆగస్టు ఒకటో తేదీ నుండి 7వ తేదీ వరకు "తల్లిపాలవారోత్స వాలు"లో భాగంగా సోమవారం యడ్లపాడు గ్రామంలో అంగన్వాడి టీచర్లు ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామంలోని తల్లులకు సమావేశం ఏర్పాటు చేసి తల్లి పాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎడ్లపాడు మండల తాసిల్దార్ విజయశ్రీ, ఈఓపిఆర్డి వరూధిని, ఎంఈఓ నాగరత్నం, సిడిపిఓ శాంత కుమారి, ఏ సి డి పి ఓ నిర్మల రాణి సూపర్ వైజర్లు పార్వతి, జోజమ్మ, వెంకట రమణ మరియు మండల అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# పటాన్ చేరు , దౌలతాబాడ్ వెళ్ళే రోడ్డు ను విస్తరించాలని సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో




**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నుండి ఇంద్రేశం మీదుగా దౌల్తాబాద్ వెళ్లే రోడ్డు విస్తరించాలని సిఐటియు సంగారెడ్డి జిల్లాఉపాధ్యక్షులు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో ఇంద్రేశంలో రాస్తారోకో నిర్వహించారు, నిత్యం వందలాది వాహనాలు తిరుగుతున్నాయని రింగ్ రోడ్డుకు దగ్గరగా ఉండడం వల్ల ఈ ప్రాంతం బాగా అభివృద్ధి చెందిందని చుట్టుపక్కల కాలనీలు బాగా అభివృద్ధి చెందాయని నిత్యం ఈ ప్రాంతం నుండి హైదరాబాద్ నగరానికి చుట్టుపక్కల ప్రాంతాలకు రాకపోకలు భారీగా పెరిగాయని దానికి అనుగుణంగా రోడ్డును విస్తరించలేదని రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, రాత్రిపూట వాహనాలు గుంతలలో పడి ప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణమే రోడ్డు విస్తరించాలని లేనిపక్షంలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని నాగేశ్వరరావు హెచ్చరించారు.

# ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్ష జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి ల ఎన్నిక..



**అక్షర విజేత/మరికల్/ధన్వాడ.** ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు లంకాల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడి గా మహేష్ శెట్టి మరియు ఓబిసి మోర్చా జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జిగా కర్లీ నిఖిల్ ను సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే శ్రీరామ్, బిజెపి మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి రెడ్డి,జిల్లా మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, జిల్లా అధికార ప్రతినిధి నరసన్ గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు పోలేమోని రమేష్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు నరేష్ గౌడ్ మరియు వై డి గుప్తా, మోహన్ రెడ్డి, రాజేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

**-ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు పునబీ పరిశీలించాలి -రాష్ట్ర మాల జేఏసీ ఉపాధ్యక్షుడు బి శివరాజ్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని రాష్ట్ర మాల జేఏసీ ఉపాధ్యక్షుడు బి శివరాజ్ అన్నారు. సోమవారం మాల జేఏసీ నాయకులు వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణను పున: పరిశీలించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాల జేఏసీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి శివరాజ్ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగబద్ధంగా, న్యాయబద్ధంగా లేదని అన్నారు. ఈ వి చెన్నయ్య కేసులో సుప్రీంకోర్టు 5 మంది జడ్జీల ధర్మాసనం ఇచ్చిన తీర్పును పూర్తిగా పరిగణనలోకి తీసుకోకుండా 6గురు జడ్జీల రాజ్యాంగ స్ఫూర్తిని పరిగణలోకి తీసుకొని తీర్పును ఇచ్చారని అన్నారు. రాజ్యాంగ నిర్మాణ సభలో చైర్మన్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్పష్టంగా షెడ్యూల్ కులాల జాబితా పై సభ సంపూర్ణంగా ఆమోదం తెలుపుతూ ఏదైనా ఈ ప్రభుత్వాలకు అధికరణ 341 నీ, 342 లో ఏవైనా మార్పులు చేయుటకు రాష్ట్రాలకు అనుమతి ఇవ్వలేదని అన్నారు. ఈ విషయంలో పార్లమెంట్ నిర్ణయం తీసుకొని రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే అమల్లోకి వస్తాయని అన్నారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించి ఏవైనా రాజ్యాంగ మార్పులు నిర్ణయాలు తీసుకోవాలి అని అనుకుంటే రాష్ట్రపతి ఆమోదం తప్పనిసరనీ,ఈ వి చెన్నయ్య కేసులో సుప్రీంకోర్టు 5 మంది జడ్జిల ధర్మాసనం స్పష్టంగా ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి విద్యారంగంలో, ఆర్థిక రంగంలో, ఉద్యోగాల కోసం ఆదేశ సూత్రాలను అమలు చేసుకోవాల్సిందిగా 2004వ సంవత్సరంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ బద్ధంగా లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గాలయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతు, తాండూర్ పట్టణ అధ్యక్షుడు పి కిష్టయ్య, మాల మహానాడు తాండూర్ పట్టణ ఉపాధ్యక్షుడు మాల ప్రశాంత్, పూడూరు మండల అధ్యక్షుడు శ్రీనివాస్, అడ్వకేట్ డి ఆనంద్, శ్రీనివాస్, అనంత రాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆశాభావంతో
# తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఎదురుచూపులు



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** హత్నూర మండలంలోని తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొని అనేక రకాలుగా నష్టపోయిన ఉద్యమకారులు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల ను అన్ని రకాలుగా ఆదుకుంటామని ప్రతి ఉద్యమకారుడికి 250 చదరపు గజముల ఇంటి నిర్మాణం చేపట్టి ఇస్తామని ఎలక్షన్ మేనిఫెస్టోలో పొందుపరిచారని ఆ విషయాన్ని మరుగున పడేయంతో ఉద్యమకారులు ప్రభుత్వం ఇచ్చిన మాట కోసం ఎదురుచూస్తూ ఆవేదన చెందుతున్నారని తక్షణమే ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, లేదంటే ఉద్యమకారులంతా ప్రజా భవన్ ముట్టడించి ప్రభుత్వానికి మర్చిపోయిన విషయాన్ని గుర్తు చేస్తామని హత్నూర మండల ఉద్యమకారుల సమితి ఉపాధ్యక్షుడు భట్టు మారుతి రాజు పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో అనేక సందర్భాల్లో భార్యా పిల్లలను వదిలి తెలంగాణ సాధన ధ్యేయంగా రోడ్లపై బైఠాయించి అనేక కార్యక్రమాలు చేశామని ఆయన ఎండన కావాలనక ధర్నాలు, రాస్తారోకాలు, ఇలా ఎన్నో కార్యక్రమాలు చేశామని ఆయన గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను మర్చిపోయిందని, ప్రస్తుత ప్రభుత్వమైన మాపై దయదాలంచి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకొని తెలంగాణ ఉద్యమకారులకు మేలు చేయాలని ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మారుతి రాజు కోరారు.ఈ కార్యక్రమంలో చెన్న నర్సింలు పొట్ల చెరువు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**మొదటిపేజీ తరువాయి**

వారు మాట్లాడుతూ తల్లిపాలే చిన్నపిల్లలకు శ్రేయస్కరమని అప్పుడే పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి పాలు పట్టించాలని. బిడ్డలకు తల్లి ముర్రుపాలు పట్టించడం వల్ల కలిగే ప్రయోజనాలపై బాలింతలకు అవగాహన కల్పించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు అందించడం వల్ల పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తద్వారా పిల్లలు పుష్టిగా బలంగా ఉంటారని తెలిపారు. చిన్నారులకు కచ్చితంగా ఆరు నెలల వరకు తల్లిపాలు అందించాలని దాంతోపాటు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలలో రక్తహీనత తగ్గడానికి పోషకాలతో కూడిన పోషకాహారం పాలు గుడ్డు చిరుధాన్యాలు అందించడం జరుగుతుందని అదేవిధంగా బాలింతలు పిల్లలకు పోషకాలతో కూడిన బాలామృతం అందించడం జరుగు తుందని తెలిపారు. అనంతరం అక్షరా భ్యాసం హ్యాండ్ శానిటైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీచర్ పద్మ. శ్రీకళ. విజయలక్ష్మి .విజయ .ఏఎన్ఎం సుజాత .ఆశా వర్కర్ సుజాత .గర్భిణీ స్త్రీలు బాలింతలు మరియు పిల్లలు స్థానికులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనంలో
# భాగంగా మొక్కలు నాటండి



**అక్షరవిజేత మందమర్రి :** స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాలు భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం పాత బస్టాండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాను రాను ప్రతి ఏటా ఎండ తో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని దీనివల్ల ఆక్సిజన్ తగ్గడం జరుగుతుందని అది నివారించాలంటే ప్రతి ఒక్కరు తమ ఇంటిలో మొక్కలు నాటాలని ఆ నాటిన మొక్కలు సంరక్షించాలని సూచించారు మొక్కలపైన మానవాళి ఆధారపడి ఉందని పేర్కొన్నారు కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మొదటి శ్రావణ సోమవారం సందర్భంగా...

**- మరకత శివాలయాన్ని దర్శించుకున్న భక్తులు.**



**అక్షరవిజేత, శంకర్ పల్లి :** శ్రావణ మాసం తొలి సోమవారం కావడంతో దేవాలయాలన్నీ శివనామ స్మరణతో మార్మోగాయి. శంకర్‌పల్లి మండలంలోని చందిప్ప మరకత శివాలయంలో తెల్లవారుజామున నుంచే భక్తులు దర్శనం కోసం వేచి ఉన్నారు. శ్రావణమాసం ఈ సోమవారం నుంచి ప్రారంభం కావడం భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని స్వామివారికి అభిషేకం చేయడానికి పోటీపడ్డారు. ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాలభైరవ స్వామికి పూజలు నిర్వహించి ఆలయంలోకి ప్రవేశించి స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి అభిషేకాలు కొనసాగగా భక్తులకు మరో క్యూలైన్ ద్వారా దర్శనం కల్పించారు. ఆలయ ప్రాంగణమంతా శివనామ స్మరణతో ఒకవైపు మారుమ్రోగగా.. మరోవైపు భజన మండలి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వామి వారిని కీర్తిస్తూ నిరంతరం భజన కార్యక్రమం నిర్వహించారు. దాతల సహకారంతో స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు దేవాలయానికి తరలిరావడంతో ఆలయం పరిసర ప్రాంతాల వరకు కేవలం ద్విచక్ర వాహనాలను మాత్రమే అనుమతించారు. ఇతర వాహనాలు అన్నింటినీ గ్రామపంచాయతీ సమీపంలోనే నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సదానందం గౌడ్, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన పూజారి సాయి శివ, ఆలయం కమిటీ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com